16న సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



బండి రమేష్‌ను ఆహ్వానిస్తున్న సభ్యులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకారం 16న ఉదయం 10 గంటలకు జరుగనుంది. కార్యక్రమానికి గొట్టిముక్కల వెంకటేశ్వరరావుతో కలిసి మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీష్ గౌడ్‌లను వారి నివాసాల్లో మంగళవారం కలిసి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. కార్యక్రమంలో మాధవరం శ్రీనివాసరావు, మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్, రాజు యాదవ్, శ్రీనివాస్, అంకెనపల్లి రాము, రవీందర్ గౌడ్, కృష్ణవేణి, విద్యాకల్పన, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ రాణాప్రతాప్ నగర్‌లోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో 2000 నుంచి 2025 సంవత్సరం వరకు చదివిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం ఘనంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

బుద్ధుడి మార్గాన్ని ఆచరించాలి



ఓల్డ్‌బోయినపల్లి: బుద్ధుడి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని సిండికెట్ బ్యాంక్ ఆఫీసర్స్ కాలనీలో భగవాన్ ఆలయం నిర్వాహకులు, కాలనీ వాసుల సహకారంతో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహాన్ని మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మక్కాల నర్సింగ్‌రావు, కాలనీ అధ్యక్షుడు శంకర్ శాస్త్రి, సెక్రటరీ రామారావు, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రావు, ట్రెజరర్ నవీన్, సూర్యప్రకాష్‌రావు, హనుమంతరావు, ప్రదీప్, శ్రీహరి, అంజన్న, గంగాధర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎజాజ్, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

'హైడ్రా' తీరుతో సామాన్యులకు తిప్పలు

బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి: నల్ల చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పేరుతో హైడ్రా అధికారుల కూల్చివేతల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. మంగళవారం నల్లచెరువు ప్రాంతాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ముందస్తు విచారణ లేకుండా హడావిడిగా పలు నిర్మాణాలను కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక బాధితులు కోర్టును ఆశ్రయించడంతో కూల్చివేతల పర్వాన్ని హైడ్రా తాత్కాలికంగా నిలిపివేసిన విషయాన్ని గుర్తు చేశారు. నల్ల చెరువు సుందరీకరణ కోసం ప్రభుత్వం 9 కోట్లు వెచ్చించి ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా చెరువులోని నీటిని పూర్తిగా తొలగించి పూడికతీత పనులను చేపట్టిందని అన్నారు. చెరువులో మట్టిని తవ్వి గుట్టలుగా పోయటం వల్ల డ్రైనేజీ వ్యవస్థ నిలిచిపోయిందన్నారు. తేలిక పాటి వర్షానికే ఇళ్లలోకి నీరు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించి బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీజేపీ పక్షాన ప్రజా పోరాటం చేస్తామని హెచ్చరించారు. చిన్నపాటి వర్షానికి నల్ల చెరువు సమీప కాలనీల్లో భారీగా నీరు చేరి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని తెలిపారు. వరద నీరు ఇళ్లలోకి రావడంతో ఇంట్లోని వస్తువులన్నీ పాడైపోయాయన్నారు. అనంతరం నష్టపోయిన కుటుంబానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆర్థిక సహాయం అందజేశారు. చెరువుల సుందరీకరణను స్వాగతిస్తున్నామని, పట్టాలు కలిగిన రైతులు భూములు నష్టపోతున్న సందర్భంగా వారికి నష్టపరిహారం అందించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జునపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు దుర్గాప్రసాద్‌రావు, శంకర్ రెడ్డి, విశాల్ సాగర్, క్రాంతి కుమార్, అశోక్, రైతులు, వెంకట్రావు నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



నల్ల చెరువు ప్రాంతంలో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

ఈటలపై నోరు జారితే ఊరుకోం



మాట్లాడుతున్న బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, నాయకులు

కూకట్‌పల్లి: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, నోరు జారితే ఊరుకోబోమని బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. బాచుపల్లిలోని మేడికుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో అపార్టుమెంట్‌లలో నివసిస్తున్న 80 కుటుంబాలకు అండగా ఉండటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, సూర్యరావు, నాగరాజు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ

దుండిగల్: మేడ్చల్ జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం గండిమైసమ్మ- దుండిగల్, కుత్బుల్లాపూర్, బాలానగర్ మండలాల్లోని వివిధ విత్తన కంపెనీలను తనిఖీ చేశారు. కొంపల్లిలోని నూజివీడు సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ స్టేట్ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విత్తన కంపెనీలో తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ మాట్లాడుతూ.. ప్రతి విత్తన కంపెనీ యాజమాన్యం నాణ్యమైన విత్తనం తయారు చేయాలని, స్టాక్ బోర్డులను మెయిన్‌టైన్ చేయాలని సూచించారు. ఎవరైనా కంపెనీ యాజమాన్యం అనుమతి లేని విత్తనాలు, నాణ్యతలేని విత్తనాలు సరఫరా చేస్తే విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన ధ్రువీకరణ అధికారి శివకుమార్, దుండిగల్ మండల వ్యవసాయ అధికారి యాదగిరి, బాలానగర్ మండల వ్యవసాయ అధికారి సాయి రమేష్ పాల్గొన్నారు.



వర్షం.. రోడ్లు జలమయం



మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ ప్రధాన రోడ్డు సమీపంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రోడ్డుపై నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందికరంగా తయారైంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసితులు బయటకు రావాలన్నా ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతం ఎత్తుపల్లాలతో ఉండటంతో వర్షం ఎప్పుడు పడినా నీరు నిలిచిపోతుందని స్థానికులు పేర్కొన్నారు. అంతేకాకుండా వర్షపు నీటితో పాటు మురుగునీరు కూడా రోడ్డుపై ప్రవహించటంతో దుర్గంధం, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు రోడ్డును సమాంతరంగా చేయాలని విన్నవించినా ఫలితం లేదని, ఇప్పటికైనా స్పందించి వర్షంనీరు నిలవకుండా రోడ్డును సమాంతరంగా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

కేపీహెచ్‌బీకాలనీ: తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అధికారులకు ఆదేశించారు. కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంజీరా నీరు తక్కువ ఫోర్స్‌తో సరఫరా అవుతుందని, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా మ్యాన్‌హోల్స్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్‌గౌడ్, ప్రతాప్, హరిబాబు, అల్లం వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, అప్పారావు, వేణుగోపాల్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నీటి సమస్యను అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం



పరీక్షలు చేయించుకుంటున్న బండి రమేష్

కూకట్‌పల్లి: పేద ప్రజలకు పార్టీ తరఫున ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ ఏడవ ఫేజ్‌లోని బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగ, నితిష్‌గౌడ్, ప్రవీణ్ కుమార్, పొడుగు అప్పారావు, అరవింద్ రెడ్డి, రంగస్వామిలను అభినందించారు. భవిష్యత్‌లో పార్టీ నాయకులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, నాయకులు మేకల మైఖేల్, అంజిబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.